:: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (18.04.2021)

**01.** పల్లవి : గతులన్ని ఖిలమైన కలియుగమందును ।
గతి ఈతడే చూపె ఘన గురు దైవము ॥ ॥ గతులన్ని ॥

**02.** చరణం : ఈతని కరుణనేకా ఇల వైష్ణవుల మైత్రి- ।
మీతని వల్లనే కంటిమీ తిరుమణి ।
ఈతడే ఉపదేశమిచ్చెను అష్టాక్షరి మంత్రము ।
ఈతడే రామానుజులు ఇహపర దైవము ॥ ॥ గతులన్ని ॥

**03.** చరణం : వెలయించె నీతడేకా వేదపు రహస్యములు ।
చలమి నీతడే చూపె శరణాగతి ।
నిలిపినా డీతడే కా నిజముద్రా ధారణము ।
మలసి రామానుజులు మాటలాడే దైవము ॥ ॥ గతులన్ని ॥

**04.** చరణం : నియమములు ఈతడేకా నిలిపె ప్రపన్నులకు ।
దయతో మోక్షము చూపె తగనీతడే ।
నయమై శ్రీ వేంకటేశు నగమెక్కె వాకిటను ।
దయచూచి మమ్మునిట్టే తల్లితండ్రి దైవము ॥ ॥ గతులన్ని ॥

\- - -